క్లుప్తంగా

16 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

చందంపేట : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని చందంపేట పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపిన ప్రకారం.. అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు కంబాలపల్లి గ్రామంలో వాహనాల తనిఖీ చేపట్టగా ఓ ప్రైవేట వాహనంలో తరలిస్తున్న 16 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

రహదారిపై గుంతలు పూడ్చివేత

గుర్రంపోడు : గుర్రంపోడు శివారు పరిధిలోని నల్లగొండ- దేవరకొండ ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను మంగళవారం ఎస్ఐ శివప్రసాద్ తన సిబ్బందితో కలిసి గుంతలు పూడ్చివేశారు. ప్రధానంగా ప్రయాణానికే వీలులేని గుర్రంపోడు బ్రిడ్జితోపాటు కట్టవారిగూడెం వరకు గల గుంతలను ట్రిప్పర్లతో మట్టి తెప్పించి ప్రొక్లెయిన్‌లతో దగ్గరుండి గుంతలను పూడ్చారు. వర్షాలు పడిన తర్వాత మరింత ప్రమాదకరంగా మారిన గుంతలను సంబంధిత అధికారులెవరూ పూడ్చడానికి ముందుకు రాకపోవడంతో ఎస్ఐనే స్వయంగా రంగంలోకి దిగి గుంతలను పూడ్చుతుండాన్ని చూసిన ప్రయాణికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

మౌలిక వసతులు కల్పించాలని ధర్నా

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలుగునాడు విద్యార్థి ఫెడరేషన్ (టీఎన్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది నిరంజన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు చిల్లంచర్ల గోపికృష్ణ, నూకపంగ కాశయ్య, చిలుక వెంకన్న, రావిరాల నాగేందర్, గణేష్, ఆర్ రమేష్‌నాయక్, నవీన్, క్రాంతి పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

దేవరకొండ: పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపిచంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల రాకేష్, ఈశ్వర్, నాగలక్ష్మి, హేమసుందర్, ఆకాష్ పాల్గొన్నారు.

ఘనంగా గురు పౌర్ణమి రథోత్సవం

మిర్యాలగూడ అర్బన్ : స్థానిక రైల్వే కాలనీలోని సాయిదత్త ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా శ్రీ షిర్డీ సాయి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తడకమళ్ల రోడ్డు చౌరస్తా నుంచి ప్రారంభించిన ఉత్సవం గాంధీ విగ్రహం వరకు నిర్వహించగా మహిళల కోలాటాలు, డబ్బు వాయిద్యాల నడుమ యువకులు నృత్యాలతో ఊరేగింపుగా తరలివచ్చారు. దారి పొడవునా భక్తులు శ్రీ సాయినాథుడిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండా శ్రీనివాస్, ప్రతాప్, జగన్నాధరావు, నరేందర్, సోమన్న, మట్టయ్య, జానికిరాముడు, శ్రీనివాసబాబు, విక్రం, పాల్గొన్నారు.

యాత్రను విజయవంతం చేయాలి

దేవరకొండ : ఈనెల చివరి వారంలో దేవరకొండ నియోజకవర్గంలో నిర్వహించనున్న 'పల్లెపల్లెకు బీఎస్పీ-ప్రగతి భవన్‌కు ఆర్ఎస్పీ' యాత్రను విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్ర కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎస్పీ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో డా. ఏకుల రాజారావు, లలిత, సహాని, ప్రకాష్, గొట్టె శ్రీరాములు, కూర శ్రీకాంత్ పాల్గొన్నారు.

సబ్సిడీ కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : టీఎస్ ఐపాస్ ఎస్సీ, ఎస్టీ పరిశ్రమల స్థాపనలో బినామీ పేర్లపై సబ్సిడీలను కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్య క్షుడు ధనావత్ సిద్దునాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధనావత్ చందునాయక్, రవినాయక్, మహేష్‌నాయక్, కిరణ్‌నాయక్, ప్రభు, సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

పెద్దవూర: నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి కుటుంబంలో విధిగా ఆరు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ హరితహారంలో భాగంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. మొక్కల పెంపకంలో మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్ దీన్‌దయాళ్, సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి పానుగోతు ధాకునాయక్, విజయ్‌కుమార్, నాయకులు ఎండీ. హైమద్‌అలీ, నడ్డి లక్ష్మయ్య, పున్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, జోగు రమేష్, ఉదయ్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. మంగళవారం మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలను నాటడం వలన పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శిరీష, లక్ష్మి, దుర్గ తదితరులున్నారు.

నిడమనూరు : మండలంలోని వేంపాడ్‌లో మంగళవారం ఉపాధ/ హామీ కూలీలు మొక్కలను



పెద్దవూరలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనురాధ

నాటారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా రోడ్డు వెంట మొక్కలను నాటిస్తున్నట్లు ఉపాధిహామీ ఎఫ్ఏ రమణ తెలిపారు. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి , అప్పటికే తీసిన గుంతల్లో మొక్కలు నాటించారు.

బాధ్యతగా మొక్కల పెంపకం చేపట్టాలి

త్రిపురారం : మొక్కల పెంపకం ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రతి ఇంటికి తిరుగుతూ గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి ఇంటిలో మొక్కలు పెంచుకోవాలని, ప్రభుత్వ లక్ష్యం మేరకు మొక్కల పెంపకంపై గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. రోడ్ల వెంట చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటి సమయానుసారం నీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పచ్ పీబీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, చింతకాయల యాదయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



అడవిదేవులపల్లి : మొక్క నాటుతున్న ఐసీడీఎస్ సిబ్బంది



త్రిపురారంలో గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ పాండమ్మ, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. 'మన ఊరు-మన ప్రభుత్వం - మన పథకాలు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం నేరెడుగొమ్ము మండలంలోని కేతేపల్లి గ్రామంలో రూ.1.54కోట్లతో అభివృద్ధి పనులకు, రూ.1.17కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.25లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500జనాభా దాటిన గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజన రిజర్వేషన్ల పెంపుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు. నూతన గ్రామపంచాయతీలకు భవనాలను మంజూరు చేయడంతో పాలన సౌలభ్యం మెరుగుపడనుందన్నారు. అనంతరం గ్రామంలో నిర్మించిన శ్మశానవాటికను ప్రారంభించారు. అలాగే పడమటి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

తండా, జోదుబావితండాలో సీసీ రోడ్డు పనులకు, ఉప్పుగండితండా, పడమటితండాలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ బాలునాయక్, వైస్ ఎంపీపీ ఆరెకంటి ముత్యాలమ్మ, లోకసాని తిరుపతయ్య, బావోజి, రవి, గణేశ్, హన్మానాయక్, పల్స వెంకటయ్య, బాలు, కోఆప్షన్ మెంబర్ పాషా, ఎంపీడీఓ ఝాన్సిలక్ష్మిబాయి, డీఈ లింగారెడ్డి, సీఐ పరుశురాం, ఎస్ఐలు రాజు, క్రాంతికుమార్, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొమురయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి



దేవరకొండ : కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మిర్యాలగూడ అర్బన్ : కొమురయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు

అడవిదేవులపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఎం మండల పార్టీ కన్వీనర్ కుర్ర శివనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ముందుగా కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ ఆకార్యక్రమంలోకేవీపీఎస్ మండల బాధ్యులు రాంబాబు, మాజీ ఎంపీటీసీ సర్వయ్య, రామాంజనేయులు, అల్లాని కోటయ్య, కాశయ్య, సాయి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర మరువలేనిది అని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఐద్వా జిల్లా ధ్యక్షురాలు వరలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణను రక్షించుకునేందుకు నేటి యువత దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు గోవర్ధన, ఊర్మిళ, కరీమునీషా పాల్గొన్నారు.

దేవరకొండ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని మంగళవారం పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ రైతు సంఘం జిల్లా నాయకులు ఎండీ మైనొద్దీన్, రంగారెడ్డి, గోవర్ధన్, మల్లాచారి, పల్లె ప్రభాకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కేసీఆర్‌దే

వేములపల్లి, మాడుగులపల్లి : సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని సల్కునూరు నుంచి మాడుగులపల్లి మండలం సీత్యాతండా వరకు రూ. 1.90 కోట్లతో 2.5 కిలోమీటర్ల మేర చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రహదారుల అభివృద్ధితోనే గ్రామాల ప్రగతి సాధ్యమన్నారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యం ఇస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పని విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపీపీ గోవర్ధిన, బీఆర్ఎస్ వేముపల్లి, మాడుగులపల్లి మండలాధ్యక్షులు కరుణారెడ్డి, బాబయ్య, పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, పలువురు సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



మంగాపురంలో బీటీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

పెద్దఅడిశర్లపల్లి : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని జెడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్, పెద్దఅడిశర్లపల్లి జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణిపి విరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నక్కలపెంట గ్రామపంచాయతీలో జెడ్పీ నిధుల నుంచి రూ.2 లక్షల వ్యయంతో మంజూరైన బోరు మోటారును ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, ఏవిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, మధుసూధన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బోడ్యానాయక్, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, ధర్మారెడ్డి, సతీష్, అంజనేయులు, శివ, శ్రీను పాల్గొన్నారు.



బోరు మోటారును ప్రారంభిస్తున్న శోభారాణి

హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం



పెద్దవూరలో మాట్లాడుతున్న నివేదితారెడ్డి

పెద్దవూర: హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ బూత్ కమిటీ సమ్మేళన సభలో పాల్గొని మాట్లాడారు. 2018 ఎన్నికల మేనిఫెస్టోలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలైన రూ.లక్ష రైతు రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, కేజీ టూ పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూమి ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. మహాజన్ సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి భారత ప్రధాని మోదీ పాలనలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కర్ణాటక రాష్ట్రం ఇస్తారా కపిల్‌దేవ్ వివరించారు. ఈ కార్యక్రమంలో విస్తారక్ నందు, బీజేపీ మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహ, నాయకులుఅంజనేయులు, శంకర్‌నాయక్, చెన్నం గంగభవాని, ఏరుకొండ పద్మ, నులక వెంకట్‌రెడ్డి, సల్వాది గోవింద్, చిట్టిమళ్ల శివ, జగన్, తిరుపతయ్య, సుమన్‌నాయక్, అంజి, రవి, శ్రీరాములు, కర్ణ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీల్లో చెత్తను తొలగించాలి

హాలియా : పట్టణంలోని సాగర్ రోడ్డు సమీపంలో ఉన్న మసీద్ వద్ద డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలని కోరుతూ ముస్లిం నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ రోడ్డులో ఉన్న మసీద్ వద్ద డ్రెయినేజీలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగ బయటకు వెళ్లడం లేదన్నారు. ఆ నీరంతా ఒకే చోట చేరడంతో చుట్టుపక్కల నివాసం ఉన్న ప్రజలు, మసీదుకు నమాజ్‌కు వచ్చే ముస్లింలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. . అధికారులు స్పందించి చెత్తచెదారాన్ని తొలగించి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఫక్రుద్దీన్, ముస్లిం పెద్దలు ఖాదర్ సాబ్, జాహెద్, ఖాసీం, అసీఫ్, మైను, రఫీ, నజీర్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

ఎమ్మెల్యేకు వినతి

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్‌కార్డులు పూర్తి స్థాయిలో అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగాకుండా కొత్త పీఆర్సీ అమలు చేసి ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలని వినతిపత్రంలో ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో పలువురు రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్ సంతాప సభను విజయవంతం చేయాలి

హాలియా : తెలంగాణ మలిదశ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ సంతాప సభ ఈనెల 9న హైదరాబాద్‌లోని జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరుగుతుందని, సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది తరలివచ్చి ఆ సంతాప సభను విజయవంతం చేయాలని జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, అనుముల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, తిరుమల్, లకుమాల మధుబాబు, తుడుం అంజయ్య, బుర్రి మొగులయ్య, తుడుం రాకేష్ పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : గ్రామ స్థాయి నుంచి నియోజవకర్గ స్థాయి వరకు పార్టీ కార్యకర్తలు సమిష్టికృషితో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కర్నాటక రాష్ట్రానికి చెందిన స్వల్పకాలిక విస్తారకులు గురునాథరెడ్డి, మాజీ ఫిలిం బోర్డు సభ్యులు వాసుదేవ్, మాజీ మ్యాంగో బోర్డు మాజీ చైర్మన్ వెంకటరమణ, శ్రీనివాస కళ్యాణ్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, లచ్చిరెడ్డి, సరిత, పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత



మిర్యాలగూడ టౌన్ : బ్యాగులు పంపిణీ చేస్తున్న యూత్ ఫర్ సేవా సంస్థ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బకల్‌వాడీ, వెంకటాద్రి పాలెం పాఠశాలల్లోని విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బ్యాగులు, కంపాక్స్‌లు, నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేద, మధ్యతరగతి వారికి సేవాల చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు.అందులో భాగంగానే పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కో ఆర్డినేటర్లు స్వామి, మన్నెం వెంకట్, పరుశురాం, బకల్‌వాడీ పఠశాల ఇన్‌చార్జ్ నారాయణరెడ్డి, వెంకటాద్రిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యపాల్, ఆయా పాఠశాలల టీచర్లు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, పీడీ సైదులు, ఏడుకొండలు, సైదయ్య, జ్యోతిలక్ష్మి, చంద్రకళ, పద్మ, సంస్థ వలంటీర్లు ఎస్. వెంకట్, వి. కుమార్ ఉన్నారు.

బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

గుర్రంపోడు : పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను పోత్సహించాలనే తపనతో తన సేవా కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నియోజకవర్గ వ్యాప్తంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్నట్లు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు మోపూరిగూడెం, కొప్పోలు ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు స్కూల్‌బ్యాగులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. నిరుపేదలకు సేవలందించడంలో బుసిరెడ్డి ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు. అనంతరం మండలకేంద్రంలో రోడ్డు ప్రక్కన కూరగాయల వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి, సర్పంచ్‌లు షేక్ మస్రత్ సయ్యద్‌మియా, తిరుగుడు జ్యోతి లింగారెడ్డిలు, రైతు బంధు సమితి అధ్యక్షుడు బి. నగేష్‌గౌడ్, గుండెబోయిన కిరణ్‌కుమార్, నర్సింహ్మారావు, లాలయ్య, జకీర్ పాఠశాలల హెచ్ఎంలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్రోత్తమ్మ, శివకుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనయాచారి తదితరులు పాల్గొన్నారు.



గుర్రంపోడులో స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న పాండురంగారెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రానున్న ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టి న రెండో విడత గిరిజన చైతన్య పాద యాత్ర మంగళవారం మండలంలోని నాగార్జునపేటతండా, జమ్మనకోటతండా, మూలతండా, చెంచువానితండా, సుంకిశాలతండా, గట్టుమీది తండాలో నిర్వహించారు. ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ పథకాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. మాజీ మంత్రి జానారెడ్డి హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, చిన్నా, చితక మిగిలిపోయిన పనులను రానున్న రోజుల్లో తాను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మునినాయక్ పాల్గొన్నారు.

దాతృత్వాన్ని చాటుకున్న జైవీర్‌రెడ్డి

పెద్దవూర : గాలి వాన బీభత్సంతో ఇంటి పైకప్పు రేకులు లేచిపోయి ఇబ్బందులు పడుతున్న వ్యక్తికి తానున్నంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నాడు. మండలంలోని తెప్పలమడుగు గ్రామానికి చెందిన నిరుపేద మద్దిమడుగు కాశయ్య ఇంటి రేకులు పదిహేను రోజుల క్రితం గాలివానకు లేచిపయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న జైవీర్‌రెడ్డి బాధితుడు కాశయ్యను తన ఇంటికి పిలిపించుకుని రెండు గదులకు సరిపోను రేకులు, ఇనుప పైపులు ఇతర సామగ్రిని అందజేశారు. రేకులు వేసుకున్న తర్వాత మీ ఇంటికి వచ్చి భోజనం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చామల సువర్ణభాస్కర్‌రెడ్డి, పల్లెబోయిన పావని, తరి రాంబాబు పాల్గొన్నారు.



తిరుమలగిరి : నాగార్జునపేట తండాలో మాట్లాడుతున్న జైవీర్‌రెడ్డి

బాధితుడికి ఆర్థిక సాయం

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం గ్రామానికి చెందిన పులకరం యాదగిరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. మంగళవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెర్ పాండురంగారెడ్డి పరామర్శించి అతడికి రూ. 10వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

డిండి : మండల కేంద్రానికి చెందిన కాంపల్లి పర్వతాలు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మృతుడి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం డిండి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 10వేలు ఆర్థికసాయంగా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేసని వారిలో దినేష్, శ్రీనివాస్‌గౌడ్, ఏటి.కృష్ణ, మహేష్, శ్రీను, రాకేష్, జనార్దన్, నరేష్, సైదా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

నిడమనూరు : మండల కేంద్రానికి చెందిన ముప్పారం మత్స్యసొసైటీ మాజీ చైర్మన్ ఎం వెంకటయ్యను మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కట్టెబోయిన గురువయ్య యాదవ్ పరామర్శించారు. ఎం వెంకటయ్య తండ్రి ముప్పారం మత్స్య సొసైటీ మాజీ చైర్మన్ మంగినపల్లి ముత్తయ్య ఆదివారం రాత్రి మృతి చెందాడు. తండ్రి, కొడుకులు ఇద్దరూ సొసైటీ చైర్మన్‌లుగా చేశారని గుర్వయ్య గుర్తు చేశాడు, ముత్తయ్య మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

మాడుగులపల్లి : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం మండల నాయకులు డిమాండ్ చేశారు. మంగవారం మండల కేంద్రంలో సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి, పీఆర్‌సీఓ పేర్కొన్న బేసిక్ ప్రకారం సిబ్బందికి రూ. 19 వేల వేతనం చెల్లించాలని కోరారు. జీఓ నంబర్ 60లో పేర్కొన్న విధంగా కేటగిరీల వారీగా సిబ్బందికి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అర్హులందరికీ ప్రమోషన్, ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వాలని, బకాయి వేతనం తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల జేఏసీ సభ్యులు సైదులు, నాగరాజు, వెంకన్న, రవి, జానయ్య ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు విద్యలో ఉన్నతస్థాయికి ఎదగాలని బంగారుగడ్డ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇంజమూరి కాటయ్య అన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇ.శివ, షేక్ బుష్రా, షేక్ సఫాలు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించగా మంగళవారం వారిని అభినందించారు. అనంతరం జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎండి.మునీర్ విద్యార్థులను సత్కరించి ఒక్కొక్కరికి రూ.2వేల రూపాయల చొప్పున ప్రోత్సాహకం అందించారు. ఈ కార్యక్రమంలో సీని యర్ ఉపాధ్యాయులు వీరనారాయణ, రాంసింగ్, వీరరాఘవులు, వెంకటయ్య, సభ్యులు సందీప్, యాదగిరి, అహ్మద్, శ్రీని వాస్‌రెడ్డి, హుస్సేన్ అరవింద్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ట్రిబుల్ ఐటీ బాసరలో కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్ కు చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థులు సీటు సాధించారు. మునగాల శృతి, రావుల అనిల్, ముఢావత్ మగేష్ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఎంపీపీ రేఖశ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీపతిరావు, సైదానాయక్, లక్ష్మయ్య, జనార్ధన్‌రెడ్డి, సరస్వతి, లక్ష్మి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : ట్రిబుల్ ఐటీ బాసరకు బకల్‌వాడీ ప్రభుత్వ పాఠశాలకు చెందిన మౌనిక ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు. మౌనిక ఐఐఐటీకి ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, లీగల్ లిటరసీ క్లబ్ ఇన్‌చార్జ్ ప్రభాకర్, వెంకటేశ్వర్లు, నాగర్జా, పద్మజ, ఉమాశంకర్, మధుసూదన్, సైదానాయక్, పాల్గొన్నారు.